www.aksharamtelugudaily.com

సుఫల

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం, 24 జూన్ 2024 పేజీలు : 4

# అడ్డంగా నిలువు దోపిడీ..

- బయట మార్కెట్లో కొన్న పుస్తకాలకు నో ఫర్మిషన్...
- ప్రభుత్వ పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలన్న నిబంధనలకు తూట్లు...
- జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యం సిండికేట్...
- పాఠశాలల్లోనే స్టేషనరీ బహిరంగంగానే అమ్మకాలు..
- యూనిఫాం,బెల్ట్,బ్యాడ్జీలు, షూ అన్నీ వారి వద్దే...
- ఒక్కో విద్యార్థి నుంచి రూ.15 వేల నుంచి రూ. 20 వేలకు పైగా వసూలు...
- మెంటనేన్స్ షరా మామూలే...
- అడ్డంగా నిలువు దోపిడీ నోరు మెదపని విద్యాశాఖ...
- జిల్లాలో అధికారుల పర్యవేక్షణ కరువు..
- నిర్దిష్టమైన ఫిర్యాదులు అందలేదని సాకులు చెబుతూ తప్పించుకుంటున్న అధికారులు...
- విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా ఓ ప్రైవేటు పాఠశాల పుస్తకాల గది సీజ్ ఒకే, చర్యలేవి..?
- జిల్లా వ్యాప్తంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి


మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్

పాఠ్య పుస్తకాల నుంచి సాక్సుల వరకు విద్యార్థులకు ఏది అవసరమైనా మా దగ్గరే కొనాలి..! లేకుంటే అనుమతించేది లేదు..,అంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి అడ్డంగా దోచుకుంటున్నాయి. ప్రతీది వారి వద్దే కొనాలని షరతులు విధిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ కనీస చర్యలు తీసుకోవడం లేదు. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కనీసం పాఠశాలలను పరిశీలించిన దాఖలాలు కూడా లేవు. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు వసూలు చేస్తున్నారు. వారు నిర్ణయించిందే ధర. వర్క్ పుస్తకాలు..,నోటు పుస్తకాలు.., డ్రాయింగ్ బుక్స్..,అంటూ బహిరంగ మార్కెట్ కంటే రెండింతలు వసూలు చేస్తున్నారు. అయినా విద్యాశాఖ నోరు మెదపడం లేదు. తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.



### జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యం సిండికేట్..,

జిల్లా వ్యాప్తంగా ప్రైయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం సిండికేట్లై దోపిడికి తెగబడుతున్నాయి. పుస్తకాల నుంచి సాక్సుల వరకు విద్యార్థులకు ఏది అవసరమైన మా దగ్గరే కొనాలి...! అంటూ హుక్కుం జారీ చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులను బహిరంగంగానే పీల్చి పిప్పి చేస్తున్నాయి. వారు చెప్పిందే ధర. బయట మార్కెట్ లో కొన్న పుస్తకాలకు నో పర్మిషన్.., లేకుంటే క్లాస్ లో నుమతించేది లేదని తెగేసి చెప్తున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు కళ్లకు కనిపించడం లేదు. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం సిండికేట్లై పాఠశాలలో విక్రయిస్తున్న స్టేషనరీ ధరలు ఇలా ఉన్నాయి. యూని ఫాం (ఒకజత) రూ.1500 నుంచి రూ.3000, బెల్ట్ రూ.150 నుంచి 200, టై రూ.100, బ్యాగు రూ.600 నుంచి రూ. 800, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ రూ. 4000 నుంచి రూ.6000 వరకు విక్రయినున్నారు. ఇవి చాలదన్నట్లు వర్క్ బుక్ ల పేరుతో రూ.2000 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నారు.




2లో..




# ఇండ్ల స్థలం కోసం జనాల డిమాండ్..

- మియాపూర్, చందానగర్‌లో 144 సెక్షన్
- సైబరాబాద్ సిపి మహంతి

**శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి :** మియాపూర్‌లోని హెచ్ఎండీఏ భూముల ఆక్రమణకు జనం యత్నించిన నేపథ్యంలో దీప్తిశ్రీనగర్‌లో పోలీసులు భారీగా మోహరించారు. మదీనాగూడలోని సర్వే నంబర్.100, 101లో ఉన్న స్థలంలో ఇళ్లు లేదా పట్టాలు ఇవ్వాలని ఆక్రమణదారులు డిమాండ్ చేస్తున్నారు. హెచ్ఎండీఏ భూముల ఆక్రమణకు జనం యత్నించిన నేపథ్యంలో దీప్తిశ్రీనగర్‌లో పోలీసులు భారీగా మోహరించారు. మదీనాగూడలోని సర్వే నంబర్.100, 101లో ఉన్న స్థలంలో ఇళ్లు లేదా పట్టాలు ఇవ్వాలని ఆక్రమణదారులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ స్థలంలోకి ఎవర్నీ అనుమతించడం లేదు. కాగా, నిన్నటి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మియాపూర్, చందానగర్ పీఎస్ పరిధిలో 144 సెక్షన్ విధిస్తూ సైబరాబాద్ సీపీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 29వ తేదీ వరకు మిగతా2 లో..



## ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం

# వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్, కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయ తనిఖీ చేసి, పెండింగ్ ధరణి, రిజిస్ట్రేషన్ స్లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియ లో వేగం పెంచాలన్నారు. రిజిస్ట్రేషన్ స్లాట్ల విషయమై దరఖాస్తుదారునికి సమాచారం అందించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా తహసీల్దార్ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

# ఇండ్ల స్థలం కోసం జనాల డిమాండ్..

(మొదటి పేజీ తరువాయి)

144 సెక్షన్ అమలు ఉంటుందని పేర్కొన్నారు.

**వివాదం ఏంటంటే..!**

ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. పేద ప్రజలు హెచ్ఎండీఏ భూములను ఆక్రమించేందుకు శనివారం యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. మియాపూర్‌లోని మదీనాగూడలో హెచ్ఎండీఏకు ప్రభుత్వ కేటాయించిన సర్వే నంబర్ 100,101లలో సుమారు 450 ఎకరాల దాకా స్థలం ఉన్నది. దాన్ని ఎప్పటి నుంచో కబ్జా చేయాలని చాలా మంది ప్రయత్నిస్తున్నా.. హెచ్ఎండీఏ అడ్డుకుంటోంది. ఈ భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తున్నారంటూ ప్రచారం జరగటంతో నగరంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. శుక్రవారం నుంచే వేలాది మంది హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న భూముల్లోకి వచ్చి తమకు స్థలాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. భూములను ఆక్రమిస్తున్నారని ఆలస్యంగా తెలుసుకున్న హెచ్ఎండీఏ అధికారులు.. స్థానిక పోలీసులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని వదిలేసి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పినా వినకుండా అక్కడే ప్రజలు కూర్చుండిపోయారు. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టే ప్రయత్నం చేసినా కదలలేదు. పైగా రాళ్లతో దాడి చేయడంతో పోలీసులు తప్పించుకునేందుకు పరుగులు పెట్టారు. పెద్ద ఎత్తున మోహరించిన పోలీసు బలగాలు అక్కడి నుంచి ప్రజలను పంపించేందుకు ప్రయత్నం చేసినా, వారి నుంచి ఎదురు దాడి ఎదురైంది.

**చట్ట విరుద్ధంగా ఆక్రమించడం సరికాదు..**

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయి. హెచ్ఎండీఏ స్థలంలోకి వచ్చిన వారికి పోలీసులు ఎంతో ప్రశాంతంగా స్థలాన్ని విడిచివెళ్లిపోవాలని చెప్పారు. అది విని కొందరు వెళ్లిపోయారు. అయినా ఇంకా చాలా మంది స్థలంలో ఉండి మాకు స్థలాలు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

– డీసీపీ వినీత్

# అంబేద్కర్ విగ్రహావిష్కరణలో రాజకీయ విమర్శలు

**- కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేసిన జడ్పీ చైర్మన్**

**- స్థానిక నాయకుల అభ్యంతరంతో స్టేజీదిగి వెళ్లిన జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 23(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గాంధీనగర్ గ్రామం లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. మంత్రి ప్రసంగించిన అనంతరం జడ్పి చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితలకు దళితబంధు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షలు దళితబంధు ఇస్తామని అందరినీ అయోమయంలో పడేసిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల పట్ల స్థానిక కాంగ్రెస్ నేతలు, సభకు హాజరైన నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఇది రాజకీయ సభకాదని, ఏదైనా ప్రశ్నించాలంటే మరో వేదిక చూసుకోవాలని చెప్పినా, ఆయన వినకపోవడంతో కొంతసేపు గందరగోళ పరిస్థితి తలెత్తింది.సభలో గందరగోళ పరిస్థితిని అదుపు చేసేందుకు ప్రయత్నించిన పోలీసులు ఆయనను అక్కడ నుండి కిందకు దింపి పంపించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సభలో రాజకీయాలు మాట్లాడి ఆందోళనకు కారణమైన జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గజ్జెల సురేష్ డిమాండ్ చేసారు.

# ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి..



**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**- ప్రభుత్వ ఎస్సి బాలుర బి, సి, ఆనందనిలయం వసతిగృహాల్లో ఆస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం/ తల్లాడ జూన్ 23( అక్షరంన్యూస్):** ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం ఎన్ఎస్పి క్యాంపు రోడ్ లోని ప్రభుత్వ ఎస్సి బాలుర బి, సి, ఆనందనిలయం వసతిగృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్ లను పరిశీలించారు. స్టోర్స్ లో వంట సామాగ్రిని పరిశీలించారు. కూరల్లో వాడే కారంను పరిశీలించి, శాంపిల్ తీసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను, మెనును అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. సరిపోను వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతిగృహ విద్యార్థులతో భోజనం, చదువు, ఏవైనా సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మంచాలు వెనుక భాగంలో బయట ఉండడాన్ని గమనించి, వార్డెన్ ను మందలించారు. మరమ్మత్తులు ఉన్న మంచాల మరమ్మతులు చేపట్టాలని, పనికిరాని వాటిని స్క్రాప్ గా తీసివేయాలన్నారు. బయటి



వ్యక్తులను హాస్టల్లోనికి అనుమతించరాదని తెలిపారు. నిర్వహణ లోపాలను సహించేది లేదని అదనపు కలెక్టర్ అన్నారు.

## అడ్డంగా నిలువు దోపిడీ..

(మొదటి పేజీ తరువాయి)

ఇలా ప్రతీది ఇక్కడే కొనాలన్న నిబంధనలు విధిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికి కనీస చర్యలు తీసుకోకుండా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వ మండల విద్యాధికారి అనుమతి ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ పాఠ్యపుస్తకాలకు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నగదు వసూలు చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలాది రూపాయల ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూ నికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, షూ అంటూ అందిన కాడికి అందినంత దోచుకుంటున్నాయి.

**కనిపించని మౌలిక వసతులు....**

జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్నాయి. పూర్తిస్థాయి మౌలిక వసతులున్న పాఠశాలలను వేళ్లమీదే లెక్కపెట్ట వచ్చు. పలు పాఠశాలల్లో మౌలిక వసతులు లేవు. విద్యార్థులకు సరిపడా ఆటస్థలాల కొరత, తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవటం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరీ వసూలు చేస్తున్నాయి. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా..,గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్ని కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలు పుస్తకాల ఖర్చు సరిపోతుంది. అయితే ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల వసూలు చేస్తుండగా, పెద్ద తరగతులకు రూ.8 వేలు నుంచి రూ.10 వేలవరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులు ప్రశ్నించడం మానేశారు. ఇది ఆసరాగా చేసుకున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వహకులు దోపిడీని పెంచారు.

**విద్యాశాఖ అధికారుల తనిఖీలు నిల్...!**

వాస్తవానికి ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల అమ్మకాలు నిషేధం. విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి పుస్తకాల అమ్మకాలను అడ్డుకోవాల్సి ఉంది. ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. అయితే విద్యాసంస్థల నిర్వా హకులు బహిరంగానే పుస్తకాల ధరలను ప్రకటిస్తున్నాయి. ఏ తరగతికి ఎంత చెల్లించాలి? నోట్ పుస్తకాలకు ఎంతా?, బెల్టుషూ వంటిది ఎంతా?.. ధరలు నిర్ణయించి వసూలు చేస్తు న్నాయి. ప్రతి వస్తువు కొనుగోలుకు రసీదు ఇవ్వాలన్న నిబంధన తూట్లు పొడిచి తెల్లకాగితంపై రేట్లు వేసి దోచుకుంటున్నారు. బహిరంగ మార్కెట్ తో పోల్చితే ఈ ధరలు రెట్టింపు స్థాయిలో ఉంటాయి. నిర్దిష్ట గడువు నిర్ణయించి పుస్తకాలు కొనుగోలు చేయాలని లేకుంటే క్లాస్ లోకి అనుమతించేది లేదని చెబుతున్నాయి. ఇవేమీ అధికారులకు కనిపించడం లేదు. నిర్దిష్టమైన ఫిర్యాదులు అందలేదని సాకులు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాల దోపిడీ యధేచ్ఛగా సాగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచిచూడాల్సిందే.

**ఆదేశాలకే పరిమితమైన విద్యాశాఖ అధికారి...!**

విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలు అమ్మవద్దని దిక్కరిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు సరే. ఆచరణలో విఫలం చెందుతున్నారు. ఇటీవల విద్యార్థి సంఘాల ఆందోళన మేరకు ఎంఈఓ ఏకశీల పాఠశాల పాఠ్యపుస్తకాల గదిని సీజ్ చేసి వదిలేశారు. యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని, ఇందులో అంతర్యామేమిటని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలపై పర్యవేక్షణ చేసి నిబంధనలు పాటించని పాఠశాలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎంపితో పాటు ఎమ్మెల్యేను కలిసిన డాక్టర్ కృష్ణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 23:** వరంగల్ ఎంపి కడియం కావ్యతో పాటు కడియం శ్రీహరిని హన్మకొండలోని వారి స్వగృహంలో టీపీసీసీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లపల్లి కృష్ణ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో కృషి చేయాలని డాక్టర్ కృష్ణకు ఎంపి, ఎమ్మెల్యే సూచించారు.

## గోపనపల్లి తండా పెద్ద చెరువును సందర్శించినకార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి జూన్ 23 అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో గల పెద్ద చెరువులోకి చేరిన కాలుష్యంతో ఆక్సిజన్ అందక చేపలు చనిపోయాయి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం నుంచి వెలువడే కలుషిత నీరు నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా చెరువులోకి విడిచారని, దీంతో చేపలు మృతి చెందాయని భావిస్తున్నారు. కలుషిత నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, నగేష్, విక్రమ్, , రంగస్వామి, రంగస్వామి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు సీవీ కుటుంబాన్ని పరామర్శించిన: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్‌లి:** రామగుండంలి రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన రెండు రోజుల క్రితం మాజీ పాత్రికేయులు సివి శ్రీనివాస్ మరణించగ వారి కుటుంబాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సివి శ్రీనివాస్ తో తనకున్న పరిచయాన్ని నెమరు వేసుకున్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజత్ అన్న మహమ్మద్ అజీమ్ మరణించినగా నివాసానికి లిరామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్లి వెళ్లి వారి వారి కుటుంబాలని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఏ ఆపద వచ్చిన నేనున్నానని భరోసా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## లిటిల్ విల్లె రంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్‌ూదవ్



**శేరిలింగంపల్లి జూన్ 23 అక్షరం న్యూస్ ప్రతినిధి :**డాపూర్ సమీపంలో ంటి రాజరాజేశ్వరి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ విల్లె ప్రీస్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన యూత్ కెన్ లీడర్ ఫౌండర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ చైర్మన్ ఆశ, వినయ్ నాయుడు యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో కాలనీ వాసులకు అతి దగ్గరలో ఉండే విధంగా స్కూల్ ఏర్పాటు చేయడం అభినందించవలసిన విషయమని వారు తెలిపారు. ప్రతి ఒక్కరిని దృష్టిలో పెట్టుకొని స్కూల్ ఫీజు పరిమితి ఉండే విధంగా చూడాలని, అంతేకాకుండా పిల్లలకు చిన్నప్పటినుంచే చదువుతో పాటే మన దేశ సాంస్కృతి, సాంప్రదాయాలను, మానవత్వ సంబంధాలను నేర్పించాలని వారు తెలపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యంతో పాటు డాక్టరు రాజేష్ రెడ్డి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ జగపతిరావు, రిటైర్డ్ నేవల్ ఆఫీసర్ నవీన్ ఉపాధ్యాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆచరించాలి





**- రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ందిరాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఏర్పాటు**

**- గాంధీనగర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 23(అక్షరం న్యూస్):**అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని, రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ముందుగా మాణిక్యపూర్ నుండి గాంధీనగర్ వరకు భారీ ర్యాలీతో వచ్చిన మంత్రి పొన్నం, అంబేద్కర్ సంఘం సభ్యులతో డప్పు కొడుతూ చిందులేశారు. అనంతరం బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మన భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తును నిర్మాణాత్మకంగా చేసుకోవచ్చన్నారు. భారత రాజ్యాంగం శాశ్వతంగా నిలిచిపోతుందని, మతం పేరుతో రాజ్యాంగంపై దాడి జరిగే కుట్ర జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల చదువులో నిర్లక్ష్యం వహించకుండా, పిల్లల చదువుకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం విద్యా, వైద్యానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తుందని, రాష్ట్రంలో 25 వేల పాఠశాలల్లో, రూ.1100 కోట్లతో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వివిధ మరమ్మత్తులతో అభివృద్ధి చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు జరగలేదని, మెగా డీఎస్సీ తో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ను త్వరగా పూర్తిచేసి నీళ్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, నాయకులు ఏపూరి సోమన్న, రెంజర్ల రాజేష్, చెప్యాల ప్రకాష్, డ్యాగల సారయ్య, రేణికుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి ఐలయ్య, ఎంపీపీ జక్కుల అనిత, వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, ప్రొఫెసర్ వీరన్న నాయక్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, మాడుగుల గోపి, అంబేద్కర్ వాదులు, ప్రజా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సమాజంలో మహిళలు స్వయంకృషితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇందిరా**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూన్ 23:** మహిళలు స్వయంశక్తితో ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. మండల కేంద్రంలో అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన శిఖొర ఉమెన్స్ బ్యూటీ పార్లర్ ను ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగపురం ఇందిరా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మరింత మెరుగు పర్చుకోవడానికి అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని, స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకొని కుటంబానికి అండగా ఉంటూ అందరికి ఆదర్శం కావాలని అన్నారు. అనంతరం ఇటీవల మండల కేంద్రంలో మృతి చెందిన పేర్నె రేణుక కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, బ్యూటీ పార్లర్ నిర్వహకురాలు కౌడగాని సుహాసిని సృజన్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్. గాదె మహేందర్ రెడ్డి, లోనే శ్రావణ్, మధుసూదన్ రెడ్డి, కడారి రవి, కౌడగాని శ్రీనివాస్.వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, కడారి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అ"పూర్వ" విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 23 (అక్షరం న్యూస్): మండలంలోని పోలంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మల్లాపూర్ లోని కన్వెన్షన్ హాల్లో ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. 21 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా గడిపారు. పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందని అమూల్యమైన మధురానుభూతిని కలిగించేది విద్యార్థి దశ అన్నారు. గురుభక్తిని విస్మరించకుండా గురువులను జ్ఞాపకం చేసుకోవడం ఆనందదాయకమని అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 21 వత్సరాల



క్రితం విద్యను భ్యసించడానికి ఉన్నంత పాఠశాలకు వెళితే ఎంతో సాధారణంగా క్రమశిక్షణతో పాటు సరైన విద్యను మాకు అందించిన గురువులు మాకు మార్గదర్శకులుగా నిలిచారని విద్యార్థులు తెలిపారు. తమకు విద్య నేర్పిన గురువులను పూలదండలతో సన్మానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు పరబ్రహ్మమూర్తి చనిపోయిన విషయం తెలుసుకుని వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి, నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సునీత, వెంకటరెడ్డి, రాజ మొగిలి, హమీద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# భరతమాత ముద్దుబిడ్డ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ

వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం /జూన్ 23 అక్షరం న్యూస్: శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిదిఅని ఖానాపురం బీజేపీ మండల అధ్యక్షులు రాజు యాదవ్ అన్నారు డాక్టర్ శామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులుమాట్లాడుతూ 'ఒకే ప్రధాని..ఒకే జెండా ఒకే చట్టం' అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు..1951లో



భారతీయ జన సంఘ్‌ను స్థాపించిన ముఖర్జీ, దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే జెండా ఉండాలని కోరుకున్నారని తెలిపారు. చిన్న వయసులోనే దేశభక్తి అలవర్చుకున్న ముఖర్జీ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు ఈ, కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, సీనియర్ నాయకులు, రమేష్ రాజేందర్ యాక సాయన్న మల్లారెడ్డి సుధాకర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చెంచు మహిళ కుటుంబానికి న్యాయం చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా డిమాండ్ .**

నాగర్ కర్నూల్ జూన్ 23(అక్షరం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామ చెంచు పెంట లో నివసిస్తున్న చెంచు మహిళ ఈశ్వరమ్మను మొలచింతలపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ పలుకుబడి కలిగిన ఉన్మాద వ్యక్తులు అత్యంత పాశవికంగా ఆమెపై శారీరకంగా మానసికంగా దాడి చేసి ఆమెని తీవ్రంగా గాయపరిచిన వ్యక్తులను ఎవరిని వదిలిపెట్టకుండా అందరిపై భారత శిక్షాస్మృతి లో ఉన్న చట్టాలన్ని ఉపయోగించి కఠినంగా శిక్షించాలని సీపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నర్సింహా డిమాండ్ చేశారు .ఆదివారం సిపిఐ బృందం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ ఈశ్వరమ్మను పరామర్శించారు . అనంతరం బాల్ నర్సింహా మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు మరో సారి జరుగకుండా ఉండాలి అంటే దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలతో పాటు వారి ఆస్తులన్నీ జప్తు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి బాధిత కుటుంబానికి మూడు నెలల్లోగా న్యాయం చేయాలని దోషులను అందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ, డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహ. నాయకత్వం వహించిన ఈ బృందంలో రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ, వి,వెంకటయ్య, ఫయాజ్, కే.కేశవులుగౌడు. కొల్లాపూర్ సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల



శివుడు, మొలచింతలపల్లి, గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి, జంగం శివుడు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బాల పీరు, జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, తదితరులతో కూడిన సిపిఐ బృందం, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధ్యత మహిళను పరామర్శించి సంబంధిత డాక్టర్లు,హాస్పటల్ సూపరింటెండెంట్ తో ఆమె ఆరోగ్య పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకున్నారు . స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన ఈ తరుణంలో కూడా మనుషుల మధ్య విభజన రేఖను గీసే హృదయ విధారక ఘటనలు జరగడం అనేది అత్యంత దురదృష్టకరమని రాజకీయాలకతీతంగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సభ్య సమాజమంతా ఖండించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి సమాజంలో మరో సారి ఇలాంటి చర్యలకు ఇంకెవరు పాల్పడకుండా నిందితుల పైన నిష్పక్షపాతంగా విచారణ జరిపించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, సంఘటన జరిగిన రాత్రి నుండి నేటి వరకు సిపిఐ స్థానిక నాయకత్వం ఈశ్వరమ్మ కుటుంబానికి అండగా నిలబడి వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరుగుతుందని. భవిష్యత్తులో కూడా ఆమెకు చట్టపరంగా ప్రభుత్వపరంగా తగిన న్యాయం జరిగేంత వరకు ఆ కుటుంబానికి తోడుగా ఉంటామని బృందం సభ్యులు హామీ ఇచ్చారు. ఈ అమానుష ఘటనలో ఎవరెవరి పేర్లతో వినపడుతున్నాయో వాళ్ళందరి పైన పోలీస్ డిపార్ట్మెంట్ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా విచారణ జరిపించి అందరినీ జైలుకు పంపాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు, బాధిత మహిళా ఈశ్వరమ్మ కు సరైన న్యాయం చేయకపోతే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు, కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 24న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

**- చిలుక శంకర్. ఐఎఫ్టీయు జిల్లా ఉపాధ్యక్షులు**




**జ్యోతి నగర్ జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఈనెల 24వ తేదీన చలో కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నాను విజయవంతం చేయాలని ఆదివారం ఎన్టిపిసి ఐఎఫ్టియు కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్ మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయని అన్నారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు జరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనం 27,000 గా నిర్ణయించి అమలు చేయాలన్నారు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సింగరేణి బొగ్గు గనుల పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్మనెంట్ చేయాలని కనీస వేతనాలజీవోలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధ్యత విధానాలకు నిరసనగా ఈనెల 4న పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలు కార్మికుల పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు పెద్దపల్లి జిల్లా ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, నాయకులు బుచ్చయ్య, ఆర్ రాయమల్లు, యు వసంత్, బి రాజయ్య, రాజు, జె రాజయ్య, రాష్ట్ర నాయకులు బి కొమురయ్య, జె స్వామి, చంద్రయ్య, బి శ్రీనివాస్, రాజయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధిద్దాం

**- బిజెపి నేత రాణా ప్రతాప్ రెడ్డి**



**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ /జూన్ 23 అక్షరం న్యూస్:** నియోజకవర్గం లో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు అధ్యక్షతన ప్రముఖ పార్లమెంటేరియన్, జాతీయవాది, మాజీ కేంద్ర మంత్రి, జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు,డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు డా.,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,కంటెస్టెడ్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్,పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,దళిత మోర్చా జిల్లా కో- కన్వీనర్ కూనమల పృథ్వీరాజ్ హాజరై డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా అంటూ జాతి జాగృతికై గళమెత్తిన మార్గదర్శి , నిరంతరం దేశం కోసమే తపించిన మహర్షి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. హిందువుల హక్కులకై గొంతెత్తి నినదించిన చైతన్య దీప్తి భారతీయ జన సంఘ్ ని స్థాపించి హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధించే విధంగా పని చేస్తూ ముందుకు సాగుదాం ఈ కార్యక్రమంలో నర్సంపేట 2 వార్డ్ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్,రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,నియోజకవర్గ ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడూరు సందీప్, పట్టణ ఉపాధ్యక్షులు శివాజన్ సింగ్ పట్టణ యువ మోర్చ అధ్యక్షులు అచ్చ దయాకర్, చెన్నరావుపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ కీసరి సాంబరాజు సీనియర్ నాయకులు పొదిల్ల రామ్ చందర్ యువ మోర్చ నాయకులు అన్వేష్, భవాని శంకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.